క్లుప్తంగా

ఎమ్మెల్యే ఎలీజా పరామర్శ



నాగేశ్వరరావును పరామర్శిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా

చింతలపూడి: ఏలూరు ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాఘవాపురం వైఎస్సార్ సీపీ నాయకుడు చుండూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా శుక్రవారం పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురైన నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే ఎలీజా ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బషీరుద్దీన్ ఎంపిక



బషీరుద్దీన్

కొయ్యలగూడెం: రాష్ట్రస్థాయి అండర్ 14 కబడ్డీ జట్టుకు తమ విద్యార్థి ఎంపికైనట్లు వీఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ స్వామి తెలిపారు. 9వ తరగతి చదువుతున్న బషీరుద్దీన్ భీమవరం (శృంగవర్షం)లో జరిగిన అండర్-14 జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు. గవర్నమెంట్ హైస్కూల్ పీఈటీ సుదర్శన్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

రాజాన పండుకు సత్కారం



సన్మానిస్తున్న మానవత ప్రతినిధులు

జంగారెడ్డిగూడెం: ఆధ్యాత్మిక సేవారత్న అవార్డు గ్రహీత డాక్టర్ రాజాన సత్యనారాయణ(పండు)ను మానవత ఆధ్వర్యాన శుక్రవారం సత్కరించారు. స్థానిక మానవత కమ్యూనిటీ హాల్‌లో ఆయనను సంస్థ సభ్యులు దుశ్శాలువా, పూలమాలతో సన్మానించారు. మానవత అధ్యక్షుడు దల్లి కేదారేశ్వర రెడ్డి, కార్యదర్శి గద్దె సత్యనారాయణ పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు పూజలు

జంగారెడ్డిగూడెం: స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో కార్తీక మాసం తొలి శుక్రవారం సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళీకృష్ణ పద్మకుమారి దంపతుల ఆధ్వర్యాన ప్రధాన అర్చకుడు మిత్తిపాటి విశ్వనాథ శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, అనంతేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకాలు, హారతులు నిర్వహించారు. అమ్మవారిని కీసర రామరెడ్డి దంపతులు, భద్రాచలం ఆలయ ప్రధాన అర్చకులు పితాని సూర్యప్రకాష్‌రావు, యర్ర నాగేశ్వరావు, సత్య చోడవరపు రంగారావు, జ్యోతి దంపతులు, దువ్వ రామకృష్ణ దర్శించుకున్నారు.

21 నుంచి సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు

కుక్కునూరు: పోలవరం నియోజకవర్గం ఏడు మండలాల్లోని సచివాలయ సిబ్బందికి, గ్రామ వలంటీర్లకు ఈనెల 21 నుంచి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు జిల్లా శిక్షణా కేంద్రం మేనేజర్ జి.ప్రసంగిరాజు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శిక్షణ తరగతులకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఆయన కుక్కునూరులో విలేకరులతో మాట్లాడారు. కుక్కునూరు మండలంలో 107 మంది సచివాలయ సిబ్బందికి, 180 మంది గ్రామ వలంటీర్లకు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల చొప్పున శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఉద్యోగులు విధి నిర్వహణలో పాటించాల్సిన అంశాలు, ప్రవర్తనా నియమావళి, యాప్‌ల నిర్వహణపై శిక్షణ ఉంటుందని తెలిపారు.

నేటి నుంచి రామానుజపురంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

కొయ్యలగూడెం: రామానుజపురం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు రోజులు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా 19వ తేదీ ఉదయం 9.43 గంటలకు స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. 33 అడుగుల ఎత్తులో నిర్మించిన ఈ భారీ విగ్రహానికి గ్రామస్తులు విరాళాలు సమర్పించారు. రింగ్ రోడ్డు గ్రామాల్లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారు.

ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఏలూరు (టూటౌన్): మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను (ఆప్కాస్) పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షుడు బి.సోమయ్య కోరారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 20, 21 తేదీల్లో ఆందోళనలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే సీఎంగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రావాలని వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య అన్నారు. ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి జంగారెడ్డిగూడెంలోని 15వ వార్డులో పార్టీ నాయకులు పల్లెనిద్ర చేశారు. అనంతరం శుక్రవారం ఉదయం నాయకులు వార్డులో ప్రజలను కలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా అచ్యుత రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని దేశంలోనే మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కొన్ని రాష్ట్రాలు అధ్యయనం కోసం ప్రత్యేక బృందాలను ఏపీకి పంపిస్తున్నాయంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్ కంచర్ల విష్ణు, పార్టీ సీనియర్ నాయకుడు బత్తిన చిన్న, కౌన్సిలర్‌లు మానవతా మూర్తి, ఉగ్గం ప్రసాద్, నేకూరి కిషోర్, సచివాలయ కన్వీనర్ బూరుగు రవి, నాయకులు గూడపాటి రాధాకష్ణ, గెద్దాడ శ్రీను, పంది రాజా, మేకా సుబ్రహ్మణ్యం, దోమరి శ్రీను, ఈలి సత్తిబాబు, దోనేపూడి రమణ తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం 15వ వార్డులో ప్రజలకు సంక్షేమ పాలనను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు

ద్వారకాతిరుమల: నాగుల చవితి పూజలు మండలంలో వాడవాడలా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే పుట్టల వద్దకు చేరుకుని తమ ఇష్టదైవమైన నాగేంద్ర స్వామిని తలచుకుంటూ పాలతో పాటు ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. శ్రీవారి కొండపైన పుట్ట వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాలు పోశారు. పలువురు చిన్నారులు పుట్టల వద్ద దీపావళి బాణసంచా కాల్చారు. అనంతరం స్థానిక చెరువు వీధిలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయానికి చేరుకుని, స్వామివారికి విశేష అభిషేకాలు, పూజాధికాలు నిర్వహించారు.



ద్వారకాతిరుమల కొండపైన పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

తెలుగు భాష మధురమైనది

ద్వారకాతిరుమల: అమ్మతనం, మాధుర్యాన్ని కలగలిపిన భాష తెలుగు అని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సీహెచ్ కాంతారావు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు శుక్రవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన కవుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి గుర్రం బంగారు పాప, అంబేద్కర్ గురుకుల పాఠశాల గ్రంథాలయ అధికారిణి సీహెచ్ వెరోనికా, గ్రంథాలయ సహాయకురాలు బట్టు మణి పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

బుట్టాయగూడెం: స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్, ఏపీఆర్ స్కూల్, విద్యారోహిణి పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిణి ఎస్.రామలక్ష్మి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.



బుట్టాయగూడెంలో చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

నూకాలమ్మకు వెండి విరాళం



ఆలయ కమిటీ ప్రతినిధులకు వెండిని అందజేస్తున్న దాతలు

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారికి రజత వస్త్రం తయారీ నిమిత్తం దాతలు వెండి విరాళంగా ఇచ్చినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ తెలిపారు. జోడెం మోషేరాజు, వెంకటలక్ష్మి దంపతులు 6 తులాలు, కలుం సింగరాజు, ప్రమీల దంపతులు 4 తులాలు, మైరెడ్డి జగదీష్, లలితా భవాని 5 తులాలు, నిమ్మగడ్డ సూర్యనారాయణ, పద్మ దంపతులు 5 తులాలు, కోటపాటి నాగమల్లేశ్వరరావు, లక్ష్మి దంపతులు 5 తులాలు, ఉడతల సుబ్రహ్మణ్యం, విజయ దంపతులు 5 తులాలు, లంకె దుర్గారావు (విజయవాడ) వెండి గొలుసు, పింద్రా రామకృష్ణ (ఆలపాడు) వెండి గిన్నె అందజేసినట్లు ఆలయ చైర్మన్ చెప్పారు. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు, ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

అన్నప్రసాదం వితరణ

జంగారెడ్డిగూడెం: కార్తీకమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని జంగారెడ్డిగూడెం వాసవీ మాత ఆలయంలో పట్టణానికి చెందిన ప్రముఖ కల్పన మెటల్(నల్ల కంకర) వ్యాపారి మద్దు వెంకటేశ్వరరావు, కల్పన దంపతులు ద్రవ్య సహకారంతో అన్నప్రసాదం వితరణ చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ముఖ్య అతిథిగా చాంబర్ ఆఫ్ కామర్స్, సొసైటీ అధ్యక్షులు వందనపు వెంకటేశ్వరరావు హాజరు కాగా, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు దూబగుంట్ల బాపిరాజు, కోశాధికారి గుళ్ళపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చండీ హోమం

జంగారెడ్డిగూడెం: స్థానిక విజయదుర్గ అమ్మవారి ఆలయంలో గురువారం రాత్రి చండీ హోమం నిర్వహించారు. ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ ఆధ్వర్యాన ప్రధానార్చకుడు సుదర్శనం వేణుగోపాలాచారి, వేద పండితుడు సత్యకిరణ్‌లు హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయధారులుగా కన్నాపురానికి చెందిన మోటేపల్లి నాగు దంపతులు వ్యవహరించారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఆలయ మహిళా కమిటీ సభ్యులు లలితా సహస్ర పారాయణం చేశారు.

రోటరీ ద్వారా చిన్నారులకు గుండె ఆపరేషన్లు చేయిస్తాం

జంగారెడ్డిగూడెం: భావితరాలకు సేవ చేయడమే తమ లక్ష్యం అని రోటరీ క్లబ్ జిల్లా 3020 గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు(దత్తా) అన్నారు. జంగారెడ్డిగూడెంలో అధికారిక పర్యటన చేసిన ఆయన అధ్యక్షులు రొంగల దేవీప్రసాద్ (కోకిలా), కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రోటరీ జిల్లా 3020 నుంచి గుండెలో పుట్టుకతోనే రంధ్రం ఉన్న 72 మంది చిన్నారులను గుర్తించి ఉచితంగా హృద్రోగ శస్త్ర చికిత్సలు చేయిస్తామని, ఇబ్బంది ఉన్నవారు రోటరీ జంగారెడ్డిగూడెం దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్లబ్ ఆధ్వర్యాన ఉప్పలమెట్ట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు అసిస్టెంట్ గవర్నర్ బోడిపిండి సుబ్రహ్మణ్యం వితరణతో 10 సీలింగ్ ఫ్యాన్‌లను గవర్నర్ దత్తా చేతుల మీదుగా అందజేశారు. దాతను పాఠశాల ప్రతినిధులు సత్కరించారు. క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉప్పలమెట్ట గురుకుల బాలికల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేసిన క్లబ్ ప్రతినిధులు

సహకార సంఘాలకు స్వర్ణయుగం

కొయ్యలగూడెం: సహకార సంఘాలకు స్వర్ణయుగం నడుస్తోందని, తద్వారా రైతుల భవిష్యత్తు ఉజ్వలం కానుందని డీసీఏవో ఆరవెల్లి శ్రీనివాస్ తెలిపారు. కొయ్యలగూడెం పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు ఆధ్వర్యాన నిర్వహించిన అఖిల భారత సహకార 70వ వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సహకార సంఘాల వ్యవస్థ పటిష్టతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని, తద్వారా 2027 నాటికి 42 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థను సహకార సంఘాలు సృష్టించనున్నాయని తెలిపారు. రామదాసు సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ కొయ్యలగూడెం సొసైటీకి త్వరలో పెట్రోల్ బంకు, అదేవిధంగా జనరిక్ మందుల షాపు మంజూరు కానున్నాయని తెలిపారు. కార్యదర్శి యర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, డీసీసీబీ ఎం.కనకమహాలక్ష్మి, సూపర్‌వైజర్ ఎస్‌హెచ్ దస్తగిరిషా, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం సొసైటీ వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీసీఏఓ ఆరవెల్లి శ్రీనివాస్

అలరించిన కవి సమ్మేళనం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీశ్రీ కళా వేదిక ప్రతినిధి శ్రీహరి కోటి ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం ఆసక్తికరంగా సాగింది. పలువురు కవులు సామాజిక అంశాలను స్పృశిస్తూ చెప్పిన కవిత్వాలు అకట్టుకున్నాయి. శ్యామల కోటి, ఎంజే సుజయ కృష్ణ, పి.అనురాధ, పి.కార్తికేయ, ఎంవీఆర్ఎస్ శర్మ, ఎస్ కస్తూరీరావు, పీఎస్ఆర్ శ్రీనివాసరావు, నున్నా అంజారావు, వి.సులోచన పాల్గొని కవి సమ్మేళనాన్ని రక్తి కట్టించారు. ఉదయం నగరానికి చెందిన రసన సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ఈదుపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం శేఖర్‌బాబు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ ఖాళీ సమయాన్ని వృథా కాకుండా గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞాన వంతులుగా మారాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చలసాని సురేంద్ర, డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు, బి.సత్యనారాయణ, అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటీ సందీప్ కుమార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

ఏలూరు (టూటౌన్): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తోన్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని రైతు సంఘాలు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరాయి. ఈ మేరకు స్థానిక ఆర్ఆర్‌పేటలోని స్ఫూర్తిభవన్‌లో ఏపీ రైతు సంఘాల జిల్లా సమన్వయ కమిటీ, కేంద్ర కార్మిక సంఘాల జిల్లా సమన్వయ కమిటీ సంయుక్త సమావేశం శుక్రవారం ఏర్పాటుచేశారు. మహాధర్నా కరపత్రం విడుదల చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కె.కృష్ణమాచార్యులు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం, రైతు రక్షణ విమోచన చట్టం తక్షణం తేవాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని కోరారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలన్నారు. ఆయా సంఘాల నాయకులు కొర్రి విజయలక్ష్మి, కాకి నాని, ఎ.అప్పలరాజు, వి.సాయిబాబు, బి.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నా కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

భూమి కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు ఇవ్వండి

అధికారులను ఆదేశించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ద్వారకాతిరుమల: ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని వెంటనే కొనుగోలు చేసి నిరుపేదలకు వాటిని పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో భూ పట్టాల పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే తలారి మర్యాద పూర్వకంగా కలసి, పూల బొకేను అందించారు. అనంతరం ఇళ్ల స్థలాల పంపిణీలో తలెత్తిన సమస్యలను ఆయనకు వివరించారు. గోపాలపురం నియోజకవర్గంలోని 20 పంచాయతీల్లో పేదలకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన లేఅవుట్‌లు ప్రస్తుతం కోర్టు కేసుల్లో ఉన్నాయన్నారు. అందువల్ల అర్హులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయలేకపోయామని చెప్పారు. దీనిపై స్పందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే భూమి కొనుగోలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించినట్టు ఎమ్మెల్యే తలారి తెలిపారు.



సీఎం వైఎస్ జగన్‌కు సమస్యలను వివరిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

సీఎం జగన్ దృష్టికి కుక్కునూరు సమస్యలు

కుక్కునూరు: కుక్కునూరులో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. శుక్రవారం నూజివీడుకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌ను ఎమ్మెల్యే బాలరాజు కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన సమస్యలైన ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లింపు విషయాలను ముఖ్యమంత్రికి వివరించగా, వెంటనే స్పందించిన ఆయన సంబంధిత సమస్యల పరిష్కారానికి బుధవారం విజయవాడ రావాలని సూచించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. అక్కడ సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి సూచించినట్టు బాలరాజు చెప్పారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ జనవరి నాటికి అందరి ఖాతాల్లో జమ చేస్తానని సీఎం వైఎస్ జగన్ చెప్పినట్టు ఎమ్మెల్యే తెలిపారు.



నూజివీడులో సీఎం వైఎస్ జగన్‌కు స్వాగతం పలుకుతున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

ముఖ్యమంత్రిని కలిసిన బీవీఎస్ రెడ్డి

లింగపాలెం: లింగపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సీనియర్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త, మైత్రి డెవలపర్స్ అధినేత బీవీఎస్ రెడ్డి శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఏలూరు జిల్లా నూజివీడులో భూ పట్టాల పంపిణీకి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు.



సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నేత బీవీఎస్ రెడ్డి

నవరత్నాలతో ప్రజల జీవన ప్రమాణాల పెంపు



మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే



పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే నాని

ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న నవరత్నాల పథకాలతో ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పు వచ్చిందని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. 123వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఏలూరు టూటౌన్ పరిధిలోని 29వ డివిజన్‌లో ఆయన నిర్వహించారు. పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందుతోన్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజల జీవన ప్రమాణాల్లో ఊహించని స్థాయిలో మార్పులు వచ్చాయన్నారు. పేద కుటుంబాలు సంతోషంగా జీవించేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. మరోసారి వైఎస్ జగన్‌ని ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత ప్రతి వ్యక్తిపైనా ఉందన్నారు. గతంలో చంద్రబాబు హామీలు ఇవ్వటం తప్ప వాటిని నెరవేర్చిన దాఖలాలు లేవని గుర్తుచేశారు. ఏదైనా సాంకేతిక లోపంతో పథకాలకు దూరమైతే వాటిని పరిష్కరించి అర్హులకు లబ్ధి చేకూరేలా చేయాలని అధికారులను ఆదేశించారు. తొలుత కార్పొరేటర్ ఉచ్చుల సుజిత, పార్టీ నాయకులు ఉచ్చుల సన్నీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి ప్రజలు, డివిజన్ నేతలు సాదర స్వాగతం పలికారు. డివిజన్‌లో పార్టీ జెండాను నాని ఆవిష్కరించారు. నాగులచవితిని పురస్కరించుకుని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, ఎన్.సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, తహసీల్దార్ సోమశేఖర్, కార్పొరేటర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

ఆడ పిల్లలకు ఉన్నత విద్యనందించాలి

గణపవరం: వచ్చే ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ వరకు 100 రోజుల పాటు జరిగే ఆడ పిల్లలను రక్షించండి – ఆడ పిల్లలను చదివించండి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి అన్నారు. శుక్రవారం గణపవరం పీహెచ్‌సీలో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. యుక్త వయస్సు వచ్చిన ఆడ పిల్లలు రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో సీహెచ్‌వో జాలాది విల్సన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారులు